## మహిళలు అన్నిరంగాల్లో ముందుండి ఆర్థికంగా ఎదగాలి

### సర్పంచ్ తిరునగిరి గోదావరి

**కొల్చారం, మార్చి 14, ప్రభాతవార్త:** మహిళలు అన్నిరంగాల్లో ముందుండి ఆర్థికంగా ఎదగాలని కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ తిరునగిరి గోదావరి అన్నారు.కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ తిరునగిరి గోదావరి వెంకటరమణ అంతర్జాతీయ మహిళ సాధికారత అవార్డును ఒడిశా రాష్ట్రంలో జరిగిన సభలో అందుకున్నారు.ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో మహిళా సంఘాల అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి అవార్డు గ్రహీత సర్పంచ్ గోదావరి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళా గ్రూపు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదావరి మాట్లాడుతూ నన్నుగుర్తించి ఈ అవార్డును బహుకరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ మేరకు మహిళలు అన్నిరంగాల్లో అబివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా గ్రూపు సభ్యులు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## పార్కులో ప్రారంభమైన సుందరీకరణ పనులు

### -పరిశీలించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోగల బాలవిహార్ పార్కును సందరీ కరణ పనులను మంగళవారం ప్రారంభించారు. పార్కులో ప్రారంభమైన సుందరీకరణ పనులను రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. ఈ సంరదృంగా కార్పొరేటర్ పుష్పనగేశ్ మాట్లాడుతూ బాలవిహార్‌లో పక్షం రోజుల క్రితం లైటింగ్ పనులను ప్రారంభించామని, త్వరలోనే పార్కు మొత్తం విద్యుత్ దీపాలతో జిమ్ము మనేలా పార్కులు కళకళాలడుతుందన్నారు. కొత్త టెక్నాలజీతో పార్కులో పనులు చేపడుతున్నట్లు, మోడల్ పార్కుగా బాలవిహార్ పార్కు నిలుస్తుందని వివరించారు. పార్కులో ఉన్న చెట్లను సుందరీకరణగా మార్పులకు ట్రిమ్మింగ్ చేయించనున్నట్లు వివరించారు. పొద్దస్తమానం పనులు చేసి అలసిపోయిన ప్రజలు పార్కులో సేద తీరి తమ అలసటను మర్చి పోయేలా పార్కులో సుందరీకరుణ పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు కార్పొరేటర్ పుష్పనగేశ్ వివరించారు. కార్యక్రమంలో ఎల్వర్తి మల్లేశ్, రాజు, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## గ్రంథాలయాన్ని సందర్శించిన మంత్రి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట పర్యటనలో భాగంగా వివిధ పోటీ పరీక్షలు త్వరలో ఉన్నందున జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని సోమవారం రాత్రి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతి, యువకులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు ఉన్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. 6 నెలల పాటు భోజనం పెట్టించాను..మళ్లీ భోజనం పెట్టిస్తాను మీరు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, సిద్దిపేటకు మంచి పేరు తేవాలని సూచించారు. యువతి యువకులు బాగా చదువుకోవడానికే మంచి గ్రంథాలయం ఏర్పాటు చేశానని తెలిపారు. 24 గంటలు గ్రంథాలయంలో చదువు కోవచ్చని ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. మంచి గ్రంథాలయ ఏర్పాటు చేయడంతో పాటు పోటీ పరీక్షలకు చదువుకోవడానికి వచ్చే తమకు భోజనం ఏర్పాటు చేసి అత్మవిశ్వాసం నింపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

**నిన్న చెప్పారు..నేడు అమలు చేశారు**

సోమవారం రాత్రి గ్రంథాలయంకు వచ్చిన మంత్రి హరీష్‌రావు పోటీ పరీక్షలకు చదువుకోవడానికి వచ్చే యువతి, యువకులకు మంగళవారం నుంచి భోజనం పెట్టిస్తానని చెప్పినమాట ప్రకారం అమలు చేస్తున్నారు. మంగళవారం గ్రంథాలయంలో యువతి, యువకులకు భోజన కార్యక్రమాన్ని గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాంలు ప్రారంభించారు. ప్రతి రోజు గ్రంథాలయంలో చదువుకునే 400 మంది యువతి, యువకులకు సొంత ఖర్చులతో భోజన ఏర్పాట్లు చేసి మరో సారి మంత్రి మానవత్వం చాటుకున్నారు.

## దుబ్బాక పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

### మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్

**దుబ్బాక, మార్చి 14, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణాభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలక సంఘం పరిధిలో స్థానిక నాలుగో వార్డులో పట్టణ ప్రకృతి వనంని పరిశీలించడం జరిగింది. అలాగే నాలుగో వార్డులో బోరు మోటర్ చెడిపోయిన దానిని రిపేర్ చేయించడం జరిగింది.16వ వార్డులు సానిటేషన్ పనులను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దుబ్బాక మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్నా కార్యాలయానికి తెలిపి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇల్లెందుల శ్రీనివాస్, అధికారులు, నాయకులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత భీంరా జట్టు



క్రికెట్ టోర్నీ కప్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**కంగ్టి, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైంలో నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంట్ మంగళవారంతో ముగిసాయి. గ్రామంలో భీంరా గ్రామ సర్పంచ్ గోదావరి బస్వరాజ్ నిర్వహించిన టర్నిలో పలు జట్లు తలపడగా మంగళవారం నిర్వహించిన ముగింపులో భీంరా జట్టు విజేతగా నిలిచినట్లు సర్పంచ్ గోదావరి బస్వరాజ్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై విజేత జట్లుతో పాటు రన్నర్ జట్టుకు కప్పులను అందచేశారు. ప్రతి క్రీడాకారుడు గ్రామాల్లో నిర్వహించే టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఎమ్మెల్యే క్రీడాకారులకు సూచించారు.

### డబుల్ బెడ్‌రూంలు అందచేసేందుకు

## అవసరమైన ఏర్పాట్లు చేయాలి

### అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**జోగిపేట, మార్చ్ 14, ప్రభాతవార్త:** అందోలు–జోగిపేట మున్సిపాలిటి పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను మంగళవారం అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పరిశీలించారు. మున్సిపాలిటి పరిధిలో అందోలు, జోగిపేటలలో నిర్మించిన డబుల్ బెడ్రూంలకు అర్హుల ఎంపిక లాటరీ పద్ధతిలో గత కొద్దినెలల క్రితం చేపట్టారు. అర్హుల ఎంపిక జరిగిపోవటంతో ప్రస్తుతం వాటిని వారికి అందచేయాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో వాటిని లబ్ది దారులకు అందచేసే క్రమంలో అవసనమైన చిన్నపాటి మరమ్మతులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న డయాలసిస్ కేంద్రానికి సంబంధించిన పనులు ఏవిధంగా జరుగుతున్నాయనే వివరాలను ఆసుపత్రిని సందర్శించి సూపరిండెంట్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం బసవేశ్వర విగ్రహం నుంచి గౌని వరకు సిసి రోడ్డు, సైడ్ డ్రెయిన్ మంజూరయిందని, వాటి నిర్మాణం పనులు చేపట్టనున్నామని ఆ ప్రాంతాని పరిశీలించారు. కాగా, అందోలు చెరువులో దోబీ ఘాట్ మరమ్మతులకు రెండు కోట్లు మంజూరయ్యాయని, ఆ పనులు కూడా త్వరలో ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలియచేశారు. ఈ సందర్భంగా వారివెంబడి మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, మాజీ ఎంపిపి రామాగౌడ్, మున్సిపల్ కమీషనర్ రవికుమార్ తదిరులు పాల్గొన్నారు.

# రౌడీలు, సస్పెక్ట్‌ల కదలికలపై నిఘాపెట్టాలి

### సీపీ శ్వేత

**సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :**

సాధ్యమైనంత వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను తగ్గించే విధంగా అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సీపీ శ్వేత అదేశించారు.సీపీ కార్యాలయంలో మంగళవారం సిద్దిపేట, గజ్వేల్ డివిజన్ పోలీసు అధికారులతో పెండింగ్,యుఐ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.2021–22లో పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలన్నారు. ఫోక్సో,ఎసీ ,, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ పరిశోధన ఉండాలన్నారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. జిల్లాలో గంజాయి, పేకాట పై ప్రత్యేక నిఘా పెట్టి సమూలంగా నిర్మూలించాలన్నారు. రౌడీలు,కేడీలు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతరం నిఘా పెట్టాలన్నారు. ప్రతి కేసులో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలన్నారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు.రాత్రి పెట్రోలింగ్ సమయంలో అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సీసీ కెమెరాలను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. సమావేశంలో పోలీసు అధికారులు మహేందర్,రమేష , చల్లా దేవరెడ్డి, శ్రీధర్, జానకీరామ్‌రెడ్డి, వీరాప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, కమలాకర్,తిరుపతి, రామకృష్ణ, రవికుమార్, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**సమాజంలో సీసీ కెమెరాల ప్రాధాన్యత**

**సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :**

ప్రస్తుత సమాజంలో సీసీ కెమెరాల ప్రాధాన్యత చాలా ఉందని ప్రజల భద్రత కోసం పోలీసుశాఖ అధ్వర్యంలో ఎన్నో కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని..ఎాటి నిర్వహణ, మర మ్మతుల కోసం ఇతర ప్రాంతాల వారిమీద అధార పడాల్సి వస్తుందని జిల్లాలోని యువకులకు ఈ రంగంలో నైపుణ్యంతో పాటు ఉపాధి కల్పించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సీపీ శ్వేత అన్నారు. పోలీసుశాఖ అధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువకులకు జిల్లా కేంద్రంలోని కోటిలింగాల దేవాలయం అవరణలో సీసీటీవీలపై ఇవ్వనున్న శిక్షణ కేంద్రాన్ని అమె మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సీసీటీవీ రిపేర్, మెంటనెన్స్‌కు చాలా డిమాండ్ ఉందన్నారు. ఈ రంగంలో మంచి ప్రావీణ్యం సాధించి జీవితంలో స్థిరపడాలన్నారు.

త్వరలోనే మహిళలకు సైతం ఈ రంగంలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, అర్ఎస్ఇటిఐ డైరెక్టర్ రాజలింగం తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సీఐలు రవికుమార్, ఫ్యాకల్టీ నాగరాజు, నజీం, సీసీటీవీ కెమెరాల శిక్షకుడు సురేష్, స్వప్న, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మ్యాడం బాలక్రిష్ణ

## కలిసి ఉంటే మనదే విజయం

### టిపిసిసి కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ

**చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఉంటేనే వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీలు ప్రసాద్‌గౌడ్, శివప్రసాద్,నాయకులు శ్రీమన్నారాయణ రెడ్డి, గోపాల్‌రెడ్డి, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

**ముదిరిన వర్గ పోరు**

కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు తారాస్థాయికి చేరింది. కొన్ని సంవత్సరాలుగా మండల కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు కొనసాగుతుంది. ఎంపీపీ, మండల అధ్యక్షుడు రెండు వర్గాలుగా విడిపోయారు. కార్యకర్తలు, నాయకులు ఎటువైపు వెళ్లాలో తెలియని అయోమయ స్థితిలోకి వెళ్లారు. మొన్నటి వరకు ఒకే తాటిపై ఉన్న ఎంపీటీసీలువిడిపోయి ఎవరికి నచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారు. వర్గపోరుకు ముగింపుపలికి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తారో లేదో చూడాలి.

### 18న బ్యాంక్ లోక్ అదాలత్

**జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 18న పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో బ్యాంక్ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ కె సూర్రిక్రిష్ణ తెలిపారు. లోక్ అదాలత్‌తో కలిగే ప్రయోజనాలపై బ్యాంక్ ఖాతాదారులకు వివరించి రాజీమార్గంలో మొండి బకాయిలు వన్ టైం సెటల్‌మెంట్ పద్దతిలో పరిష్కరించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. బ్యాంక్ ఖాతాదారులు బ్యాంక్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఆయా మండలాల ప్రజలు ఏవైనా అనుమానాలు, సమస్యలు ఉంటే జహీరాబాద్ లీగల్ సర్వీసెస్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా బండ్ల ఊరేగింపు..

### ప్రత్యేక ఆకర్షణగా బండి శిడి

**నర్సాపూర్, మార్చి 14.ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణాపూర్ గ్రామంలో శ్రీ మల్లన్న జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బండ్లను ఊరేగించారు అంతేగాక ఈ జాతరలో బండిశిడి తిరుగుట కార్యక్రమం ప్రత్యేకాకర్షణగా నిలిచింది.అంతేగాక శ్రీ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ ఉత్సవాల్లో ఆ గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ పాల్గొని మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్బంగా సర్పంచ్ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ గ్రామస్తుల అధ్వర్యంలో ఈ మల్లన్న జాతరకు వచ్చె భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా అన్ని వసతులను కల్పించారు. మూడు రోజుల పాటు సాగే నారాయణపూర్ మల్లన్న జాతర ఉత్సవాలకు భక్తులు పరిసరా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరిలి వచ్చి శ్రీ మల్లన్న కృపకు పాత్రులై విజయవంతం చేశారు కాగా బుదవారం పాచిబండ్ల ఊరేగింపు తో ఈ మల్లన్న జాతర ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ జాతర ఉత్సవాలు గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ పాల్గొనగా ఈ జాతర ఉత్సవాలు ఒగ్గు పూజారులు గొల్ల సత్తయ్యయాదవ్, వీరయ్యయాదవ్, మాణయ్యయాదవ్, శ్రీశైలంయాదవ్,అర్జున్‌యాదవ్ నర్సింలు యాదవ్ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలోగ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్ తో పాటు, ఉప సర్పంచ్ దుర్గాగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీరామాగౌడ్,వార్డు సభ్యులు ,గ్రామ నాయకులు రోటం పెద్దులు, ఎడ్ల అశోక్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, రోటం నర్సయ్య, ఎడ్ల పోచయ్య,కిష్టని యాదయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన కౌన్సిలర్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, మార్చి 14, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని 1వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అశోక్‌గౌడ్ పరిశీలించారు.మున్సిఫల్ 1 వ వార్డు జగన్నాథరావు కాలనీ నిర్మాణం అయినప్పటి నుండి ఇప్పటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి , మరికికాలువలు లేక ఈ కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. కాగా ఈ 1 వ వార్డుకు కౌన్సిలర్ గా అశోక్‌గౌడ్ ఉన్నందున 40 ఏండ్ల కళ ఇప్పుడు సాకారం అయ్యింది, కాగా ప్రస్తుతం ఈ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి, ఈమేరకు ఈ కాలనీ వాసులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కౌన్సిలర్ అశోక్‌గౌడ్ అధ్వర్యంలో జగన్నాథ రావు కాలనీలో అన్ని సమస్యలు పరిష్కరించబడుతున్నాయని వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తు అశోక్‌గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈనిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని పేర్కొంటు పనులను వెంటనే పూర్తి చేయాలని కౌన్సిలర్ అశోక్‌గౌడ్ సూచించారు. ఈకార్యక్రమంలో అహ్మద్, ఉమర్, సలీమ్, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న వినోద్ నాయక్

## గిరిజన బాలుర వసతి గృహంలో సమస్యలు ఫుల్

### -పౌష్టికాహారాన్ని విద్యార్థులకు పెట్టేది ఎప్పుడో ?

### -గిరిజన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ నాయక్

**కౌడిపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గల గిరిజన బాలుర వసతి గృహంలోని సమస్యలను పరిష్కరించటంలో వార్డెన్‌కు ఉత్సహం లేదు కాని విద్యార్థులపై లాఠీ ఝళిపించడానికి సిద్ధంగా ఉంటాడని గిరిజన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి గిరిజన బాలుర వసతి గృహంలో నాణ్యత లేని భోజనం చేసినట్లు ఆయన ఆరోపించారు. వార్డెన్ గోవింద్‌ను బదిలీపై వికారాబాద్‌కు పంపించి మొగుడంపల్లి నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన యాదయ్య విద్యార్థులకు తిండి సరిగ్గా పెట్టకుండా బాధపెడుతున్నట్లు ఆయన తెలిపారు. వార్డెన్ యాదయ్య వచ్చిన నాటి నుండి మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని విదా ర్యర్థులు చెప్పారని ఆయన వివరించారు. వసతి గృహ వంట మనిషి చంద్రకళ అసభ్యంగా తిడుతున్నట్లు విద్యార్థులు తెలిపారని ఆయన చెప్పారు. ఇక్కడ పనిచేసే వాచ్‌మెన్‌ను కొట్టి తిట్టి ఇంటికి పంపించి అతని స్థానంలో ఆడ పనిమనిషిని పెట్టుకోవడంతో విద్యార్థులకు బాధలు ఏక్కువైనట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసే వార్డెన్‌ను పైగా టెక్మాల్ మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు ఇంచార్జిగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసే వార్డెన్‌ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



చిన్నశంకరంపేటలో ముందస్తు అరెస్టు అయిన బిజెపి నాయకులు

**చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావు పర్యటనను దృష్టిలో పెట్టుకొని బిజెపి నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు పోగుల రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుంతదని, రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. రాష్ట్రంలో బిజెపికి పెరుగుతున్న ఆదరణను చూసి ఒర్వలేకనే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మంత్రులనైన, ఎమ్మెల్యేలలైన నిలదీస్తామని అన్నారు.

### అవార్డు అందుకున్న సర్పంచ్‌కు సన్మానం

**కొల్చారం, మార్చి 14, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా సాధికారత అవార్డును అందుకున్న కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ తిరునగిరి గోదావరిని మహిళా సంఘాల బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఒడిశా రాష్ట్రంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ గోదావరి వెంకటరమణ అవార్డును అందుకున్న విషయం పాఠకులకు విధితమే. అవార్డును అందుకున్న సర్పంచ్‌ను మహిళా సంఘాలు సత్కారించి అభినందించారు. కార్యక్మమంలో మహిళా సంఘాల బాధ్యులు పాఠశాల ఉపాధ్యాయులు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న సర్పంచ్‌ను సన్మానిస్తున్న మహిళలు

### తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన

## నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష

**నంగునూర్, మార్చి 14, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామానికి చెందిన బండి తిరుపతి (25) మద్యానికి బానిసై కన్న తల్లిని కడతేర్చాడానికి హత్యయత్నం చేసిన కేసులో నిందితునికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ సిద్దిపేట అసిస్టెంట్ సెషన్స్ జడ్జి స్వాతిరెడ్డి తీర్పునిచ్చినట్లు సిద్దిపేట రూరల్ సీఐ జానకిరామిరెడ్డి మంగళవారం తెలిపారు. 2021 జూలైలో తిరుపతి తల్లిని డబ్బులు ఇవ్వలని లేకుంటే చంపేస్తానని బెదిరింపులకు గురి చేశారని తెలిపారు. ఈ క్రమంలో తల్లిని చంపాలనే ఉద్దేశంతో ఇంటి ముందట గల సీసీ రోడ్డుపై బండి సారవ్వపై కత్తితో మెడ వెనుక,వీపులో, ఛాతిపై ఇతర చోట్ల నరికిడాని తెలిపారు. రక్తపు మడుగులో ఉన్న అమెను చికిత్స నిమిత్తం వెంటనే 108లో అసుపత్రికి తరలించినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి తిరుపతిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కోర్టులో విచారణ అనంతరం తిరుపతి నేరం చేసినట్లు రుజువుకావడంతో న్యాయమూర్తి నిందితునికి రెండు యేండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు. నిందితుడు తిరుపతికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని సీపీ శ్వేత అభినందించినట్లు తెలిపారు. త్వరలోనే రివార్డులు అందజేస్తామని సీపీ తెలిపినట్లు సీఐ జానకీరాంరెడ్డి వివరించారు.

### ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**జగదేవ్‌పూర్, మార్చి 14 (ప్రభాతవార్త):** పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగదేవ్‌పూర్ మండల పరిధిలోని రాయవరం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం రాయవరం గ్రామానికి చెందిన సిద్దునూరి గణేష్(32) మంగళవారం ఉదయం తన భార్యతో వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళివస్తానని చెప్పి వెళ్ళి బావి వద్ద ఉన్న చింతచెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటనను చూసిన తోటి రైతులు కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. సమాచారం అందుకున్న జగదేవ్‌పూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### జిల్లాలో పకడ్బంధీ ఏర్పాట్లు

### హాజరు కానున్న 22,622 మంది విద్యార్థులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

నేటినుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో సంబంధితశాఖ అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు చేశారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులు గంటల ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.నిమిషం అలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించే ప్రసక్తి లేదని అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 41 కేంద్రాలను సిద్ధం చేశారు. జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, అరు ప్రభుత్వ అనుబంధ కళాశాలలు, 15 ప్రైవేటు కళాశాలల్లో పరీక్షల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో 8030, వోకేషనల్ విభాగంలో 313, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 8316, వోకేషనల్ విభాగంలో 3140 మొత్తం 22,622మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. సీసీ కెమోరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడానికి అధికారులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు ప్లయింగ్ సా ్వడ్స్, 4 సిట్టింగ్ స్క్వాడ్స్ నియమించారు. 41 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 41 మంది డిపార్టుమెంట్ అఫీసర్లు, 15 మంది అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు, 1158 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థులు ప్రశాంతవంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి మొత్తంమీద అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ సీపీ**

జిల్లాలోని 41 పరీక్ష కేంద్రాల వద్ద ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ శ్వేత తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల నుంచి 500 మీటర్ల వరకు ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

**ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్**

**మంత్రి హరీష్‌రావు**

నేటీ నంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండడంతో పరీక్షలు రాసే జిల్లా విద్యార్థులకు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మంగళవారం అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి అందోళనకు గురికాకుండా అత్మవిశ్వాసంతో రాయలన్నారు. కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్‌కు ఇంటర్ పరీక్షలు పునాదిలాంటివన్నారు. పరీక్షలు మంచిగా రాసి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాను అగ్రస్థానంలో నిలుపాలని అకాంక్షించారు.

**ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతిలేదు...**

**దుబ్బాక, మార్చి14, ప్రభాతవార్త:**

ఇంటర్‌మీడియట్ వార్షిక పరీక్షలకు ఉదయం 9 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. నిబంధనల ప్రకారం ఉదయం 8:45 గంటల నుంచి 9 గంటల మధ్యలో ఓఎంఆర్ పత్రాన్ని విద్యార్థులు పూర్తి చేయాలి. ఉదయం 8:00 నుంచి 8:45 గంటల వరకు పరీక్షకు అనుమతిస్తారు. కచ్చితంగా ప్రశ్నపత్రాన్ని 9 గంటలకు ఇస్తారు. ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదని ఇంటర్ బోర్డు స్పష్టంచేసింది. ఇంటర్ పరీక్షలు ఈనెల 15న ప్రారంభమై ఏప్రిల్4 వరకు కొనసాగుతాయి. మొత్తం 9,47,699 మంది హజరుకానున్నారు. రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఈనెల 29వ తేదీతో ముగుస్తాయి. 2021,2022లలో 70శాతం సిలబస్‌తో పరీక్షలు జరుగగా రెండేళ్ల తర్వాత 100 శాతం సిలబస్‌తో పాటు గతంలో మాదిరిగా ఈ సారి పరీక్షలు జరుగనున్నాయి. ఇంటర్ విద్యార్థులు ఒత్తిడి, భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి విజయం సాధించాలి. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి. పరీక్ష కేంద్రాల్లో ఏలాంటి సమస్యలు ఉన్న విద్యార్థులు కంట్రోల్ రూమ్: 040 24601010246550275 ని సంప్రదించాండి.

# పేరుకే మున్సిపాలిటీ...అభివృద్ధి శూన్యం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్**

**రామాయంపేట, మార్చి 14, ప్రభాతవార్త :** రామాయంపేట పేరుకే మున్సిపాలిటీ అని, అభివృద్ధి మాత్రం శూన్యమని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీలో మెదక్ రోడ్ నుండి సిద్దిపేట రోడ్ వెడల్పు పనులు గత 4 ఏళ్లుగా పెండింగ్ ఉన్నాయన్నారు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్నాయి కనుక పనులు మళ్లీ ప్రారంభించారని ఆరోపించారు. ఈ రహదారి వెడల్పులో భాగంగా ఇండ్లు, స్థలం కోల్పోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోడ్డు వెడల్పులో ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుల ఇళ్లు, స్థలం పోకుండా చూసుకున్నారని ఆరోపించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులకు పట్టణ అభివృద్ధి మీద ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. వీరి నిర్లక్ష్యం కారణంగా ఈ ఉమ్మడి మండల ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా చాలా సమస్యలతో మెరుగైన సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పించడంలో అధికార పార్టీ నాయకులు విఫలం అయ్యారని దుయ్యబట్టారు. బస్టాండ్ నుండి సాయిరాం థియేటర్ వరకు అర కిలోమీటరు కూడా ఉండదని, మరో రోడ్డు మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు వేసే మరో రోడ్డు అవసరమా అని ప్రశ్నించారు. మెదక్ రోడ్డు నుండి దౌల్తాబాద్ రోడ్డు, మరియు పట్టణం మధ్యలో నుండి వెళ్ళే రోడ్డు కేవలం 21 ఫీట్లు ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ రోడ్డు వెడల్పుల కార్యక్రమం ద్వారా పేదోళ్ల ఇండ్లు పోతున్నాయి కాని, లోకల్ బీఆర్ఎస్ ఇండ్లు, స్థలాలు మాత్రం ఏమి పోవట్లేదని అన్నారు. అంతేకాకుండా అసంపూర్ణంగా రోడ్డు ఉండటం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోయారని, చాలా మందికి గాయాలయ్యాయని, మున్సిపాలిటీ డ్రైనేజీ కట్టి పైన కప్పు వదిలేయటం వల్ల అందులో పిల్లలు, పెద్దలు పడుతూ గాయాల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తొందరగా రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయించాలని ప్రజల పక్షాన తమ బిజెపి పార్టీ కోరుతుందని ఆయన అన్నారు.



జస్టిస్ నాగేశ్వరరావుకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## జిల్లాల్లో క్రికెట్‌ను అభివృద్ధి చేయాలి

**జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్**

**సిద్దిపేట రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :** హైదారాబాద్‌లోని హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ సింగల్ కమిటీ సభ్యులు జస్టిస్ ఎల్.నాగేశ్వర్‌రావును జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిశారు. టి. జిల్లాలో క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అయన వెంట జమ్ము తదితరులు ఉన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

**మర్కుక్, మార్చి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో జీవాగ్రో ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మంగళవారం రైతు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ ప్రసన్నసుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఓ నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవ సాయ పంటకు మందులు పిచికారి చేసే సమయంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరానికి రక్షణ దుస్తులు, మాస్కు, చేతులకు గ్లౌజ్‌లు ధరించి మందు పిచికారి చేయాలని సూచించారు. పిచికారి సమయంలో పొగ త్రాగడం, నీరు సేవించడం, భోజనం చేయడంలాంటివి చేయకూడదని తెలిపారు. మందులను చేతితో కలుపకుండా కర్రను వినియోగించాలని, కీటకనాశన మందుల డబ్బాలను పిల్లలకు అందకుండా భద్రపర్చాలని తెలిపారు. గాలి వీచే దశలోనే మందు ద్రవణాన్ని పిచికారిచేయాలని, స్ప్రేయర్ నాజోల్‌ను శుభ్రపరిచేందుకు నోటి తో ఊదరాదని, ప్రమాదవశాత్తు మందు కళ్ళలో పడితే వెంటనే శుభ్రమైన నీటితో కడుక్కోవాలి, ఖాళీ మందు డబ్బాలను గుంత తీసి పూడ్చాలని రైతు లకు వివరించారు. కార్యక్రమంలో జీవోగ్రా కంపెనీ ప్రతినిధి నరోత్తంరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి రజినికాంత్, రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు రుణాల అందజేత



రుద్రారంలో రుణ పత్రాలను డ్వాక్రా మహిళలకు సర్పంచి లక్ష్మణ్

**చిన్నశంకరంపేట, మార్చి 14, ప్రభాతవార్త:** భారాస ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందిస్తుందని రుద్రారం సర్పంచి మంచాల లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం గ్రామంలోని 31 మహిళా సంఘాలకు 14లక్షల63వేల 248 రుపాయల మంజూరు పత్రాలను ఆయన అందించారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలను అందించినందుకు గాను భారాస ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం అభ్యున్నతికి కృషి చేస్తా

**నూతన అధ్యక్షుడు అంజనేయులుగౌడ్**



నియామకం పత్రాన్ని అందుకుంటున్న అంజనేయులుగౌడ్

**నంగునూర్, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాజగోపాల్ పేట గ్రామంలో గౌడ సంఘం సభ్యులు మంగళవారం సమావేశం నిర్వ హించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రంగు అంజ నేయులుగౌడ్, ఉపాధ్యక్షులుగా సుదోగని రాములుగౌడ్, డైరెక్టర్లుగా కంకటి రామస్వామి, తాళ్లపల్లి భాస్కర్‌గౌడ్, బాలమణి నూతన కమిటీనీ ఎక్సైజ్ అధికారుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గీతా పారిశ్రామిక సహకార సంఘం అభ్యున్నతికి కృషిచేస్తానని తెలిపారు. గౌడ సంఘ ం సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో మాజీ గౌడ సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వరయ్య, రంగు రాజుగౌడ్, పర్శరాములు, యాదగిరి, నారాయణ, బాలయ్య, శ్రీనివాస్‌గౌడ్, హరీష్, కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**చిన్నశంకరంపేట,మార్చి 14, ప్రభాతవార్త:** నేటి నుండి ప్రారంబమయ్యే ఇంటర్ పరీక్షలకు అదికారులు సర్వం సిద్దం చేశారు. చిన్నశంకరంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉదయం 9 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైన అనుమతించేది లేదని సూరిండెంట్ నాగేందర్ తెలిపారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పాపన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల ఛీఫ్ సూపరిండెంట్ నర్సింలు పేర్కొ న్నారు. కళాశాలలో విద్యను ఆర్జించిన మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యా ర్థులు 358మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో 187 మంది, ద్వితీయ సంవత్సంలో 171 మంది విద్యా ర్థులు విద్యను ఆర్జించినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు సజావు గా, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశాలు లేనట్లుగా తగు ఏర్పాటు చేసినట్లు, సిసి కెమెరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలురాయనున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ సర్టిఫికెట్లు అందజేత

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని కంది గ్రామం లోని ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థు లకు మంగళవారం ఎంఈఓ డి అంజయ్య సర్టిఫికెట్లను అందచేశారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మస్థైర్యం కొరకు బాలికలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. మండలంలోని 15 ఉన్నత పాఠశాలల్లో, 14 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 30 రోజులపాటు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణఅందించినట్లు ఎంఈఓ అంజయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.




విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ఎంఈఓ అంజయ్య

## జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో భాగంగా వార్త సేకరణకు వెళ్లిన ఒ జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వ్యక్తిపై సిద్దిపేట త్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు సిఐ భానుప్రకాష్ తెలిపారు. జప్తినాచారం మదిర దోమలోనిపల్లికి చెందిన రైతులు వారు పండించిన పత్తిని అమ్ముకోవడానికి సోమవారం దుద్దెడ శివారులోని తొగుట రోడ్డులో ఉన్న మహదేవ్ పత్తి మిల్లుకు వెళ్లారు. పత్తిని తూకం వేసిన సమయంలో రైతులకు అనుమానం రావడంతో మిల్లు యాజమాన్యన్ని నిలదీశారు. మిల్లులో జరుగుతున్న మోసన్ని రైతులు విలేకరులకు ఫోన్‌లో వివరించారు. దాంతో సంఘటన స్థలానికి చేరుకున్న విలేకరులు రైతులకు జరుగుతున్న మోసన్ని తెలుసుకొని యాజమాన్యంతో మాట్లాడి రైతుకు రావాల్సిన మిగత డబ్బులను ఇప్పించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు యాజమాన్యం తరపున మాట్లాడుతూ మిల్లులో జరిగిన అన్యాయాన్ని పేపర్లలో రాయవద్దంటు రైతులను, విలేకరులను నానా రకాలుగా బూతూలు తిట్టడని తెలిపారు. జర్నలిస్టుల విధులను అడ్డుకొవడంతోపాటు ఇంటికి వెళ్తున్న ఒ జర్నలిస్టును రోడ్డుపై ఆపి అతనిపై దాడి చేశాడు. దాంతో మండలంలోని విలేకరులు త్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సురేందర్‌పై కేసు నమోదు చేసినట్లు వివరించారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టు సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ వెళ్లి సురేందర్‌పై కఠిన చర్యలు తీసుకొవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పిఏసిఎస్ డైరెక్టర్‌గా ఉండి రైతుల పక్షాన మాట్లాడకుండా మిల్లు యాజమాన్యం తరపున మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అతన్ని రైతులు ఎన్నుకున్నది రైతులకు మేలు చేస్తాడని కాని రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిండానికి కాదాని వారు విస్మయం వ్యక్తం చేశారు.

## విలేకరిపై దాడి చేయడం సరైందికాదు

**-ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్**

**గజ్వేల్, మార్చి 14 (ప్రభాతవార్త):** కొండపాక మండలానికి చెందిన ఓ దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న బందారం బాల్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకుడు, పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్‌రావు దాడి చేయడం సిగ్గుచేటని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఎన్ఎస్‌యుఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుద్దెడ శివారులోని మహదేవ్ కాటన్ మిల్లులో ఒక క్వింటాల్ పత్తికి 75 కిలోలు తప్పుడు తూకం వేస్తున్నారని సదరు విలేకర్ రైతుల వద్ద సమాచారం సేకరించారని విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు సురేందర్‌రావు ఇష్టానుసారంగా దూషిస్తూ దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సమస్యల పరిష్కారానికి వెళ్ళిన మీడియా మిత్రునిపై చేయిచేసుకోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతుల సమస్యలను అధికారంలోఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, అధికారులు పరిష్కరించాల్సిందిపోయి రైతులను మోసం చేయడం ప్రభుత్వానికి సరికాదన్నారు. మీడియా మిత్రునిపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 3 దుకాణాలను దోచేసిన దొంగలు..

**-ఫిర్యాదు అందలేదన్న పోలీసులు..**

**వికారాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దొంగలు రోజు రోజుకు రెచ్చిపోతు న్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతుండటం తో పట్టణ ప్రజలు భయాంధోళనకు గురవుతున్నారు. సోమవారం ఓ ఇంట్లో చొరబడి దొంగలు నగదు, బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. సోమవారం అర్థరాత్రి పట్టణంలోని 3 వ్యాపార దుకాణాల్లో చొరబడి సామాగ్రి, నగదు దొంగిలించారు. పట్టణంలోని ఆలంపల్లి రోడ్డులోని సినీమాక్స్ థియేటర్ సమీపంలో గల లెనిన్ క్లబ్ బట్టల దుకాణంలో, కైరా ఉమెన్స్‌వేర్ బట్టల దుకాణం, బస్టాండ్ సమీపంలోని క్రోంప్టన్ ఎలక్ట్రానిక్ ట్రేడర్స్ షాపు లో సోమవారం అర్థ రాత్రి దొంగలు పడ్డారు. దుకాణా షెట్టర్‌లను ధ్వంసం చేసి దుకాణాల్లోకి చొరబడి నగదు, సామాగ్రి ఎత్తుకెళ్ళినట్లు నిర్వాహకులు తెలిపారు. లెనిన్ క్లబ్ బట్టల దుకాణంలో రూ.లక్ష, కైరా ఉమెన్స్ వేర్ దుకాణంలో రూ.1100 నగదు అపహరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు సమాచారం అడుగగా, దొంగలు వీడియో ఫుటేజ్‌లు అందాయని, దొంగతానికి గురైన దుకాణ యజమానులు ఫిర్యాదు చేయలేదని స్థానిక పోలీసులు పేర్కొంటున్నారు.

## సేవే లక్ష్యంగా ఉప్పల ఛారిటబుల్ ట్రస్టు : జడ్‌పిటిసి

**కడ్తాల్, మార్చి 13, ప్రభాతవార్త :** కల్వకుర్తి నియోజకవర్గంలో గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తెలిపారు. కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని డా. అఖిల్, సర్పంచ్ విజయలక్ష్మి శంకర్‌తో కలిసి ఉప్పల ట్రస్టు ఛైర్మన్ తలకొండపల్లి జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ ప్రారం భించారు. 268 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం సర్పంచ్ విజయలక్ష్మి శంకర్ గ్రామ పెద్దలతో గ్రామాన్ని పర్యటించి నిరుపేదలకు ఇండ్ల నిర్మాణంకోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ లక్ష్మి శంకర్, ఉపసర్పంచ్ సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ యాదవ్, నాయకులు నరసింహ, రవి, శాంతి, శ్రీశైలం, పంతుజగన్, శ్రీను, రాజు, మోహన్, మల్లేష్, సూర్య, పకీర, మహేష్, కృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి

**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం కృషి చేస్తున్న దని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు టీఎస్ ఐపాస్(తెలంగాణా రాష్ట్ర పరిశ్రమలు.ప్రాజెక్టుల మంజూరీ ప్రక్రియ) కింద అన్‌లైన్ ద్వారా ధర ఖాస్తు చేసుకున్న 17 యూనిట్లకు గాను 10 యూనిట్లను కమిటీ ఆమోదించి నట్లు మరో యూనిట్‌ను వివిధ కారణాలతో తిరస్కరించగా మరో 6 యూనిట్లకు పరిశీలనలో ఉంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకుగాను ధరఖాస్తున్నచేసుకున్న 17 మంది లబ్దిదారు ల్లో 10 మంది లబ్దిదారులకు అమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.ఇదివరకు కమిటీ ద్వారా అమోదం పొందిన 21 మంది లబ్దిదారులకు రూ.54,50,227 లక్షల సబ్సీడిని అమోదించడం జరిగిందని,ఇందులో 8 మంది ఎస్సీ లబ్దిదారులకు రూ.24.75లక్షలు,11 మంది ఎస్టీ లబ్దిదారులకు గాను రూ.29.51లక్షల రూపాయల సబ్సీడిని అలాగే పావలా వడ్డీ కింద రూ.25లక్షల సబ్సీడిని సమావేశంలో కమిటీ లబ్దిదారులకు మంజూరీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మహిళా లబ్దిదారులకు 45 శాతం,పురుషులకు 35శాతం సబ్సిడీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.వివిధ శాఖల్లో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ధరఖాస్తులను పద్ధతి ప్రకారం స్క్రూటిని చేసి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు ధరఖాస్తులను పరిష్కరించాలన్నారు.ధరఖాస్తు చేసుకునే ఎస్సీ,ఎస్టీ లబ్దిదారుల కుల ధ్రువీకరణ నిర్ధారించుకొని ముందుకు వెళ్ళాలన్నారు.మంజూరైన యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్‌కుమార్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బాబూమోజెస్,ఎల్‌డీఎం.రాంబాబు,మోటర్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ మేఘ తదితరులు పాల్గొన్నారు.

## వీధికుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్**

**నర్సాపూర్, మార్చి 14.ప్రభాతవార్త:** వీధి కుక్కల పట్ల పట్టణ ప్రజలు ఎప్పడి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ పేర్కొన్నారు.మంగళవారం నర్సాపూర్‌లో మండల పరిషత్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ అధ్యక్షతనలో వీధికుక్కలతో అప్రమ్తంతగా ఉండాలన్న తదితర ఆంశాల పై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, వీధికుక్కల పట్ల ప్రజలు తీసుకోవ ల్సిన జాగ్రత్తల కోసం అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ మాట్లాడుతూ మున్సిఫల్ పరిదిలో రోజురోజుకు ప్రజల పై, పిల్లల పై వీధికుక్కల, కోతుల దాడులు అధికమయ్యాయని తెలిపారు, వాటి పట్ల ప్రజలు, పిల్లలు, తల్లిదం డ్రులు తగు జాగ్రత్తలు తీసుకునే విదంగా చూడాలని వారికి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు, అంగన్‌వాడి టీచర్లకు ఆయన సూచించారు. ఈ మధ్య కాలంలో చిన్న పిల్లలపై వీధికుక్కల దాడులు ఎక్కువైనందున పిల్లలను ఇంట్లో నుండి బయటకు రానివ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చె చిన్న పిల్లలను క్షేమంగా వారి ఇంటికి చేర్చె బాధ్యత అంగన్‌వాడి టీచర్లు, ఆయా లు తీసుకోవాలన్నారు. రోజురోజుకు పట్టణంలో వీధి కుక్కల, కోతుల దాడులు ఎక్కువవుతున్నందున వాటి వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందన్నారు వాటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జి వో ను తీసకరావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్, మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తో పాటు, పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్, ఎంఈఓ బుచ్యానాయక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్, కౌన్సిలర్ లు అశోక్‌గౌడ్, బుచ్చేష్‌యాదవ్, లతరమేశ్‌యాదవ్,ఆయా విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట,మార్చి 14, ప్రభాతవార్త:** మండల పరిధి మడూర్ గ్రామంలో తల్లిదండ్రులు లేని నిరుపేద కుటుంబానికి చెందిన యువతి వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గౌడ్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు మూర్తి శంకర్, బూత్ అధ్యక్షుడు శివ, స్థానిక మడూర్ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం 'కంటివెలుగు' : సర్పంచ్

**వర్గల్, మార్చి 14 (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని గౌరారం గ్రామ సర్పంచ్ వినోద నర్సింహ్మారెడ్డి, డాక్టర్ హరితలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గల్ మండలంలోని గౌరారంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క కంటి సమస్యలను పారద్రోలడానికి కృషి చేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని కార్యక్రమంలో మన రాష్ట్రంలో జరగడం మన అదృష్టమని సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కరుణాకర్‌రెడ్డి

**మర్కుక్, మార్చి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ సోమవారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆర్‌విఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు గుర్రాల విజయ్ బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం చాలా బాధాకరమని అన్నారు. మృతునికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉన్నందున రూ.2 లక్షల బీమా సొమ్ము మృతుని కుటుంబానికి అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేశ్‌ముదిరాజ్, బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ, సీనియర్ నాయకులు నర్సింలు, గుర్రాల శ్రీను, భాస్కర్, కుమార్, శ్రీను, మత్స్యకార సంఘం అధ్యక్షుడు కనకయ్య, బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం, కుమార్, మల్లేశ్, మహేందర్, గణేష్, బలరాం, స్వామి, భాను తదితరులు ఉన్నారు.

## వర్ధంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, మార్చి 14, ప్రభాతవార్త:** శివ్వంపేట మండల వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి తల్లి స్వర్గీయ నాయిని సునంద ప్రథమ వర్థంతి వేడుకలు మండల పరిధిలోన పాంబండ గ్రామంలో మంగళవారం నాడు జరిగాయి. వర్థంతి వేడుకలకు హజరైన వారిలో నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో పాటు, ప్రజా ప్రతినిధులు ప్రముఖులు హాజరై నివాళ్ళు అర్పించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఆమె సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షుడు కల్లూరి హరిక్రిష్ణ, జడ్పీటీసీ సభ్యులు పబ్బ మహేష్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, వెల్దుర్తి ఎంపీపీ అధ్యక్షులు స్వరూప నరెందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రాంరెడ్డి, కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ హనుమంతరావు, మండలపార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, భూపాల్‌రెడ్డి, జి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు వాణి రామ్‌మోహన్‌రెడ్డి, సర్పంచి శివులు, మాజీ సర్పంచి అనితా, ఆత్మ కమిటి డైరెక్టర్ బిక్షపతి, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్‌రెడ్డి, నాయకులు క్రిష్ణాగౌడ్, సత్యనారాయణ గౌడ్, యాదగౌడ్, మహేష్ యాదవ్, నవిన్‌గౌడ్, రాజశేఖర్, శ్రీనివాస్ ఆకుల, ప్రభాకర్ గుప్తా,మురళి గుప్తా, రవిందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## నేరెగిగుంట పాఠశాలలో స్వయంపాలన

**జోగిపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నేరెడిగుంట ప్రాథమిక పాఠశాలలో మంగళవారంనాడు స్వయంపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే గురువులుగా వ్యవహరించారు. డిఇఒగా మనోజ్‌కుమార్, ఎంఇవోగా సాయి సమృత్, హెచ్‌ఎంగా ప్రణీత, పిఇటిగా భానుప్రసాద్, లక్ష్మినారాయ, ప్రశాంత్, శైలజ, లావన్య, అనూష, శిరీష, వైష్ణవి, మౌనికలు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల హెచ్‌ఎం పారిజాత, మహెందర్, క్రిష్ణవేణి, గోపాల్, పాపారావు, భార్గవి, ఎస్ఎంఎస్ చైర్మన, మొగులయ్యల ఆధ్వర్యంలో స్వయంపాలన జరిగింది.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**కొడంగల్,మార్చి 14ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపా ధ్యాయురాలు సంధ్యలు పాఠశాల క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మారుతినారా యణను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్దులు క్రమశిక్షణ,ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సీఆర్పీ శ్రీనివాసులు, పాఠశాల యాజమాన్య కమిటీ చెర్మన్ అంజనేయులు పాల్గొన్నారు.



గొల్లపల్లిలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**జగదేవ్‌పూర్, మార్చి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయు లుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. స్వయంపాలన దినోత్సవంలో డీఈఓగా జశ్వంత్, ప్రధానోపా ధ్యాయురాలిగా మైత్రి, ఎంఈఓగా అరుణజ్యోతి, ఉపాధ్యాయులుగా నందిని, అంజలి, పవన్, ప్రదీప్, పిఈటిగా పవన్, అటెండర్‌గా విష్ణులు వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించినందుకు చాలా సంతోషంగా ఉందని, నిజ జీవితంలో ఉపాధ్యాయ వృత్తి చేపడితే ఎంతో బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలుకూరి వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అశోక్, మేనక, విజయలక్ష్మి, కవిత, పుష్పలత, రఘురాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మంగోల్ ప్రాథమిక పాఠశాలలో...**



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సర్పంచ్

**కొండపాక, మార్చి 14, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుగా వ్యవహరించిన విద్యార్థులను అభి నందించారు. ఈ ఏడాది 124 మంది విద్యార్థులుండడం సంతోషకరమని వచ్చే విద్యాసంవత్సరంలో ఈ సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో ఏంపికైన ఈ పాఠశాలలో పనులు త్వరత్వరగా జరుగుతున్నాయని మరి కొంది రోజుల్లో కలరింగ్ చేసి పర్నిచర్ కుడా తెప్పించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ అదనపు తరగతి గది నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మంత్రి హరీష్‌రావు చేతుల మిదుగా మన ఊరు మన బడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవి ప్రవంతి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామచంద్రం, ఉపాధాయులు లావణ్య, సత్యక్రిష్ణ, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

అదేవిధంగా కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో హెచ్‌ఎంగా భవాని, కలెక్టర్‌గా ప్రీతి, అడిషనల్ కలెక్టర్‌గా అనూష, ఆర్‌జెడిగాసందీప్, డిఈఓగా మానస, డిప్యూటి డిఈఓగా వివెక్, ఎంఈఓగా శివ ప్రశాంత్,హెచ్‌ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, కనకయ్య, జలజ, బాలమల్లయ్య, నిర్మల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవిద్య పాఠశాలలో...**



శ్రీ విద్య పాఠశాలలో స్వయం పాలన జరుపుకుంటున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ విద్య పాఠశాలలో మంగళవార విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని సంతో షంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలకు చేరుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం కానవచ్చింది. కలెక్టర్‌గా చంద్రిక, డిఈఓగా హర్షవర్ధన్, ఎంఈఓగా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా ప్రతీక్‌గౌడ్, ఉపాధ్యాయులుగా నాగచైతన్య, శివకుమార్, శ్రీనితి, ద్వితీహాస, మన్విత, హర్షిత్, చరణ్య, రవిళిక, స్నేహిత, అవంతిక, అక్షర, ప్రవణిలతో పాటు 72 మంది విద్యార్థులు పదవులు నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బాధ్యతలు నిర్వహించిన ఉత్తమ విద్యార్థులైన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిత లాక్ష్యప్ప, సుమాన్‌లు అభినందించి బహుమతులు అందచేశారు.

## ప్రాథమిక పాఠశాలలో రాగి అంబలి కేంద్రం ఏర్పాటు

**మిరుదొడ్డి, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెప్యాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సహ కారంతో మంగళవారం సర్పంచ్ మాచాపుర ం లక్ష్మీ యాదగిరి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా విద్యార్థు లకు రాగి అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని సర్పంచ్ అన్నారు. రాలిఅంబలి విద్యార్థుల అరోగ్యానికి ఎంతో మేలు చేస్తుం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తోట రేఖ, ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు లోకేష్,చంద్రశేఖర్ శర్మ, మల్లేశం, చంద్రమౌళి, అంగన్‌వాడీ టీచర్లు, అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మిరుదొడ్డి, మార్చి 14, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మోతే గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ అధ్వర్యంలో లక్ష్మక్కపల్లి అర్‌విఎం అసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అర్‌విఎం అసుపత్రి వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమత, డాక్టర్ మనోజ్, దివ్య, సంయుక్త మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, గణేష్‌రెడ్డి, ప్రకాష్, ఉప సర్పంచ్ మానస రంజిత్ చంద్రం తదితరులు పాల్గొన్నారు.

**బీమా సర్టిఫికెట్ల అందజేత**

మండల పరిధిలోని మోతే గ్రామంలో ఇటీవల జంగం ఎల్లం మరణించడంతో రైతు బీమా సర్టిఫికెట్లను మంగళవారం సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అధ్వర్యంలో ఎఈవోకు అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానస రంజిత్, వార్డు సభ్యులు మాయస చంద్రం, ఎఈవో అఖిల్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో బిజెపి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**అక్కన్నపేట, మార్చి 14,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని బిజెపి నాయకులు వృక్షప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ సర్పంచ్ కర్ణకంటి శ్రీశైలం చలిరవేంద్రాన్ని ప్రారంభించారు. మండుతున్న వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు అందుబాటులో చలివేంద్రాన్ని నెల కొల్పినట్లు వీరాచారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి భూక్యా సుధాకర్,జంగపల్లి శ్రీనివాస్,కొయ్యడ కార్తీక్,సలేంద్ర తిరుపతియాదవ్,గొట్టె మహేందర్,కర్ణకంటి వినయ్‌కుమార్,పిట్టల హరీష్‌కుమార్ పాల్గొన్నారు.



బిజెపి నాయకులను ఆరెస్టు చేసిన పోలీసులు

## బిజెపి నాయకుల అరెస్టు

**న్యాల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నాయకులకు మద్దతుగా వెళుతున్న ఆ పార్టీ నాయకులను హద్నూర్ పోలీసులు అరెస్టుచేసి పోలీసు ఠాణాకు తరలించారు. మహేశ్వరంలో బిజెపి బిఆర్ఎస్ నాయకుల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను పురస్కరించుకుని బిజెపి నాయకులకు మద్దతు పలికేందుకు మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు మండల మాజీ అధ్యక్షులు ఈదులపల్లి ఈరణ్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌గంగ్వార్, బిజెవైఎం మండల ప్రధానకార్యదర్శి నర్సింలు, నాయకులు ప్రభుచారి, ఓంకార్‌యాదవ్, అశోక్ తదితరులను హద్నూర్ పోలీసులు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. సాయంత్రం వరకు ఠాణాలో ఉంచుకుని సొంత పూచికత్తుపై వదిలేశారు. బిఆర్ఎస్ నియంత పాలనకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందని, వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని నాయకులు పేర్కొన్నారు.

## ఆరెట్లలో 16 సిసి కెమెరాలను ప్రారంభించిన డిఎస్‌పి

**కంది, మార్చి 14, ప్రభాతవార్త:** గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే అందరికి ప్రయోజనకరంగా ఉంటుందని సంగారెడ్డి డిఎస్‌పి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సిసి కెమెరాలను డిఎస్‌పి గ్రామ సర్పంచ్ కాసాల ప్రసన్నరాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, కెమెరాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కంటి నిండ కునుకు హాయిగా తీసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి రూరల్ సిఐ సిద్దు శివలింగం, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలివెళ్లిన కెవిపిఎస్ నాయకులు



హైదరాబాద్‌క తరలివెళుతున్న కెవిపిఎస్ నాయకులు

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడులు పి.అశోక్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులపై దాడులు రోజురోజుకు పెరుగుతన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులకు రక్షణ కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు చైర్మన్, సభ్యులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టి మల్లేశం, మహేష్, నాయకులు మహేందర్, శ్రీనివాస్, విజయ్, ఉశయ్య, ఏసోలు, సురేష్, రాజేష్, సుధాకర్, ప్రకాష్, యాదయ్య, రమేష్, డి డేవిడ్, లక్ష్మణ్, టి నరసింహారాజ్, డి వెంకట్, దిలీప్, శ్రీకాంత్, నవీన్, అనిల్, ఆనంద్, అష్పాక్, సంతోష్, అనుక్, దుర్గా ప్రసాద్, ధన్ను, నగేష్, భాస్కర్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



అభయంజనేయస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయ 8వ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి హాజరు కాగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పోరేటర్ సుష్మ నగేశ్, ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు రఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, బాధ్యులు వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్లకు ధరఖాస్తులు ఆహ్వానం

**పుల్కల్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో బ్యాక్ లాగ్ ఖాళీ సీట్ల భర్తీ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో, మీ-సేవా కేంద్రాల్లో, ఇంటర్‌నెట్ సెంట్రర్లలో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ధరఖాస్తులను ఈ నెల 16వ తేదీలోగా చేసుకోవాలన్నారు. 6 నుంచి 9వ తరగతి వారికి పరీక్షలను ఏప్రిల్ 16వ తేదీన, 5వ తరగతి వారికి ఏప్రిల్ 23న నిర్వహించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.

## అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 14, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొలిపర్తి గ్రామానికి చెందిన బాబు అనారోగ్యానికి గురికావడంతో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ద్వారా విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి పరామర్శించి, రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందించినట్లు పుట్టి రాజుముదిరాజ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, జాతీయ నాయకుడు కాసాని వీరేష్ ల ఆశీస్సులతో ఇంకా ముందు ముందు తమ సేవలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణోత్సవం

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు వరలక్ష్మి ప్రవీణ్‌కుమార్ స్వగృహంలో నిర్వహించిన మల్లన్న కళ్యాణోత్సవంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్పనగేశ్ కుర్మ పాల్గొన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న కార్పోరేటర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నట్లు పుష్పనగేశ్ సూచించారు. కార్యక్రమంలో పండు పెద్దాపురం, శ్రీశైలం, సోము పెద్దాపురం, ఎంపిటిసి సభ్యులు రాములు, రామగౌడ్ తదితరులు ఉన్నారు.



కళ్యాణోత్సవంలో పాల్గొన్న రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్పనగేశ్

# తగ్గుతున్న పత్తి ధర-లబోదిబోమంటున్న రైతన్న

## అమ్మితే ధర తక్కువ-ఇంట్లో ఉంచితే వ్యాధుల బాధ

**కంగ్టి, మార్చి 14, ప్రభాతవార్త:**
పత్తి పండించిన రైతుల పరిస్థితి అడకత్తెరలో పోకపచ్చలా తయారయింది. పండించిన పత్తిని అమ్ముకుందామంటే ధర తక్కువ పలకడం, ఇంట్లో ఉంచుకుందామంటే వ్యాధుల బారిన పడాల్సిన దయనీయ స్థితని పత్తి రైతులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధధించి పూర్తి వివరాల్లోకి వెళితే...గతేడాది సాగు చేసిన పత్తిని వ్యాపారులకు అమ్ముకున్నాక ధర పెరగడంతో నస్టాలకు లోనైన పత్తి రైతులు ఆ మారు సైతం ధర పెరుగుతుందన్న ఆశలో ఉండగా రోజు రోజుకు ధర తగ్గుతుండటంతో దిక్కుతోచని స్థితిలో పత్తి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. గత సంవత్సరం రైతులు తాము పండించిన పత్తిని అమ్మేసుకున్నాక ఏకంగా వేయి రూపాయలకు పైగా ధర పెరగడంతో అంత వరకు అమ్ముకున్న రైతులు భారీగా నష్టాలకు లోనయిన విషయం విధితమే. ఈ సారి పత్తి ఏరుకుంటున్న సమయంలో క్వింటాలుకు 9వేల 5వందల రూపాయల వరకు ధర పలుకగా పత్తి దిగుబడి అంతంతగా ఉండటంతో ప్రారంభంలోనే 9వేలకు పైగా ధర ఉంటే మరో మాసంలో 12వేలకు పైగా ధర వస్తుందని ఆశించిన రైతులు తాము పండించిన పంటను వ్యవసాయ పొలం గట్ల వద్ద, తమ ఇండ్లలో భద్రపర్చుకున్నారు. ధర



రైతులు ఇండ్లలో నిల్వ ఉంచుకున్న పత్తి

పెరుగుతుందన్న ఆశలో ఉన్న రైతులకు రోజు రోజుకు ధర తగ్గుతుండటంతో ఏం చేయాలో తెలియన రైతులు తికమకపడాల్సి వచ్చింది. ప్రారంభంలో 9వేలకు పైగా పలికిన ధర ప్రస్తుతం 7వేలకు చేరుకోవడంతో రైతులు దిగాలు చెందక తప్పడం లేదు. ఇంట్లో దాచుకున్న పత్తితో ఆరోగ్యాలు దెబ్బతింటుండటం, వ్యవసాయ పొలాల కాడ ఉంచిన పత్తికి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియన రైతులు కంటి మీద కునుకు లేకుండా పత్తిని కావాలి కాయాల్సిన దయనీయస్థితి నెలకొంది. పత్తి ధర పాతాళానికి పడిపోతున్నా ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహారిస్తుండటంతో రైతులు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి క్వింటాలు పత్తికి 10వేల రూపాయల వరకు ధర పలికేలా చర్యలు తీసుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.



ముక్తాపూర్‌లో హాత్ సే హాత్ జోడో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతల

## ముక్తాపూర్‌లో హాత్ సే హాత్ జోడోయాత్ర

**నాగల్‌గిద్ద, మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల పంట రుణాలను ఏకకాలంలో 2 లక్షలను మాఫీ చేయడం ఖాయమన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ కార్యాక్రమాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు పాటిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కె శ్రీనివాస్, సాగర్ శెట్కార్, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్‌సింగ్, నాయకులు తాహేర్, సాయి పాటిల్, నేరు నాయక్, నారాయణ, సంజు పాటిల్, కాలేద్ తదితరులతు పాల్గొన్నారు.

## బీరప్ప జాతరలో ఎమ్మెల్యే పూజలు



బీరప్ప జాతరలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని ఏటిగడ్డ సంఘం గ్రామంలో కొనసాగుతున్న బీరప్ప జాతరలో సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాయత కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పు నిర్మలా రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సిద్దన్న, సర్పంచులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, గంగన్న, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, నాయకులు సంజీవరెడ్డి, కృష్ణ, చిరు, చింటు గౌడ్, చారి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : కౌన్సిలర్

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 14, ప్రభాతవార్త :** కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 6వ వార్డు కౌన్సిలర్ దేమె యాదగిరి కోరారు. బుధవారం వార్డులో కంటివెలుగు శిభిరం ప్రారంభమవుతున్న సందర్భంగా ఆయన మంగళవారం నాడు అందుకు సంబంధించిన కరపత్రాలను వార్డులోని ఇంటింటికి తిరుగుతూ పంచారు. వార్డులోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ స్థానిక వైశ్యా భవన్‌లో నిర్వహించనున్న కంటివెలుగు శిబిరానికి చేరుకొని కంటి పరీక్షలు చేయించుకొని, డాక్టర్ల సూచనల మేరకు అవసరమైన వారు కంటి అద్దాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ స్వాతి, అంగన్‌వాడి టీచర్, ఆశావర్కర్‌తో పాటు వార్డుకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కంటివెలుగుకురావాలని కరపత్రాలతో ప్రచారం చేస్తున్న దేమె యాదగిరి



హైదరాబాద్‌లో హెచ్‌ఎం వినయపాటిల్‌కు అవార్డును అందచేస్తున్న దృశ్యం

## వినయపాటిల్‌కు ఉమెన్ ఐకాన్ అవార్డు

**జహీరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రధానోపాధ్యాయులు వినయపాటిల్‌కు అరుదైన అవార్డు దక్కింది. సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలోగల తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు వాకాటి సూర్యలత, జులూరి స్రవంతి, విజయలక్ష్మిలు వినయ పాటిల్‌ను శాలువా సత్కరించి ఉమెన్ ఐకాన్ అవార్డులను అందచేశారు. ఆయా రంగాల్లో సేవలు అందించిన మహిళలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవార్డులను అందచేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సమాజసేవలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వినయ పాటిల్‌కు అవార్డును అందచేశారు. ఉమెన్ ఐకాన్ అవార్డును అందచేసిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి వినయ పాటిల్ కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో తన సేవా కార్యక్రమాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఇండియా చైర్మన్ మామిడి భూమిరెడ్డి, ఆర్గనైజర్ వీరమణి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**కంగ్టి, మార్చి 14, ప్రభాతవార్త:** ఆనారోగ్యానికి గురైన మండలంలోని తుర్క వడగావ్ గ్రామానికి చెందిన దోండిబా కుమారుడికి కార్పోరేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్సలు అందుకునేందుకు మంగళవారం నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేశారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ. 18వేల చెక్కును ఎమ్మెల్యే అందించారు. చెక్కును అందుకున్న కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు స్టేషనరీ వస్తువుల పంపిణీ

**రామచంద్రాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసమాగ్రిలను పంపిణి చేశారు. తెల్లాపూర్ మున్సిపాల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు మంగళవారం పంపిణి చేశారు. యువసేన బాధ్యులు తలారి మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన పంపిణి కార్యక్రమంలో పాటిమిది పాండు కురుమ, రవి చారి, బిక్షపతి, ధరణి రాజు, నరసింహా, నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చేబర్తి మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి మృతి

**మర్కుక్, మార్చి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన చేబర్తి గ్రామ మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి అనారోగ్యం కారణంగా మంగళవారం మరణించారు. విషయం తెలుసుకున్న జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మాధవిరాజిరెడ్డి, మండల నేతలు పలువురు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్‌గా బాల్‌రెడ్డి చేబర్తి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన అనారోగ్యం కారణంగా మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. వీరితో పాటు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, మార్చి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు స్థానిక సర్పంచ్ అరుణనర్సింలు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశ్‌ముదిరాజ్, నాయకులు కృష్ణ, నర్సింలు, గుర్రాల శ్రీను, కర్ణాకర్, భాస్కర్, కుమార్, మత్స్య శాఖ అధ్యక్షుడు కనకయ్య, కుమార్, మల్లేశ్, మహేందర్, గణేష్, బలరాం, స్వామి తదితరులు ఉన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం-ప్రభుత్వ భూమి రియల్టర్ వశం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్

**కౌడిపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ నాయకుల అండదండలు, మరోపక్క అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ రోడ్డుకు ఆనుకుని కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాచేసి, చదును, బోరుబావి తవ్వించి, యాధేచ్ఛగా వెంచర్ తయారు చేయడానికి సిద్ధమైన రియల్టర్‌పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజీపేట రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తునికి గేట్ సమీపంలో 765డి ప్రధాన రహదారిపై మైనార్టీకి చెందిన ఒక వ్యక్తికి 245/7 సర్వేలో ఎకరాల కొద్ది భూమి ఉన్న కూడ ప్రస్తుతం ఇండియా లోకాకుండా దుబ్బాయిలో నివసించున్న విషయాన్ని పసిగట్టిన బిఆర్ఎస్ బడానాయకులు మైనార్టీ పేర ఉన్న భూమి విస్తీరణంను తునికి గ్రామంలో గల ఓ వ్యక్తి పేర ధరణిలో మార్పు చేసి, హైదరాబాద్‌కు చెందిన బడా రియల్లర్‌కు అప్పగించి సోమ్ము చేసుకోవడం బాగుంది. కాని ఇక్కడే ట్విస్టు ఉంది సర్వే నం 245/7 పట్టా భూమి తోపాటు సుమారుగా 7 ఎకరాల లావాణి (ప్రభుత్వ భూమి)ని కబ్జా చేసి, బిఆర్ఎస్ నాయకులకు రూ.35 లక్షల చేతులు మార్పించి, రియాల్టర్‌కు అప్పగించిన విషయం విధి



ప్రభుత్వభూమిని కబ్జాచేసిన రియల్టర్ భూచదును చేస్తున్న దృశ్యం

తమే. కాకా సదరు రియాల్టర్‌కు బిఆర్ఎస్ బడా నాయకులతో ఉన్న సంబంధంతో యాదేచ్ఛగా కంచే వేయించి, వెంచర్‌గా మార్చుతున్నట్లు ఆయన ఆరోపించారు. రియాల్టర్ ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు తీసుకోకుండానే ప్రభుత్వ సెలవు దినంతో బోరుబావి, భూమి చదును చేస్తునానులారు తెలిపారు. ఇంత జరుగుతున్న మండలాధికారులు మాత్రం నిర్లక్ష్యం ధోరణి కారణంతో రియాల్టర్ భూ చదును చేసి వెంచరు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు విషయం తెలిసినట్లు ఆయన రోపించారు. ఇదే విషయమై తహశీల్దార్ కార్యాలయంలో వివరణ కోరడానికి ప్రయత్నం చేయగా, ఎమ్మార్వో అందుబాటులో లేకపోగా డిప్యూటి తహశీల్దార్‌ను ఫోన్ త్వీరా వివరణ తీసుకోనే ప్రయత్నం చేయగా పోన్స్పం దించ లేదు.

ఏదిఏమైనా జిల్లాఉన్నాతాధికారులు కోట్ల విలువ భూకబ్జ విషయమైన ఏ ఒక్క ఆధికారి స్పందించలేదని ఆయన వాపోయారు. ఇప్పకికైనా జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు చేసుకోని భూమిని పరీక్షించాలని పలువురు మేధావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాట బిజెపి రాష్ట్ర నాయకులు తదితరులు ఉనా న్నరు.



క్రిష్ణాపూర్ పాఠశాలలో స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

## క్రిష్ణాపూర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**ఝరాసంగం, మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని క్రిష్ణాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా మహేష్, ఎంఈఓగా స్వాతి, ఉపాధ్యాయులుగా పరమేశ్వరి, రక్షన, అక్షిత, శ్రీలత, శిరీష, గాళప్ప, అభిషేక్, శ్రీకాంత్, రాహుల్‌లు వ్యవహరించారు. ఒక రోజు ఉపాధ్యాయులుగా మారి విధులు సక్రమంగా నిర్వహించిన విద్యార్థులైన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు శివరత్నం, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ శాంతప్ప, గ్రామ సర్పంచ్ అమర్‌జీత్‌లు అభినందించారు.

## జాగ్రత్తలు పాటిద్దాం..ఆరోగ్యంగా జీవిద్దాం...

**ఝరాసంగం, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మేళను నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి డాక్టర్ రమ్య మాట్లాడుతూ జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా జీవించే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి నిత్యం ఉదయం వాకింగ్ చేయాలని, కొన్ని నిమిషాలైనా యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఆహారాన్ని భుజించడంలో సమయం సారణి విధిగా పాటించాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి బాధ్యులు షాకీర్ అలీ, సంతోషం, సుదర్శన్, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## వివాహానికి 150 కిలోల బియ్యం పంపిణీ

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని 23వ వార్డులోని రవీంద్రనగర్ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబంలో జరుగనున్న వివాహానికి బిఆర్ఎస్ నేత పులిమామిడి రాజు తన వంతుగా 150 కిలోల బియ్యాన్ని అందచేసి తన దాతృత్వాని చాటుకున్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గొట్పల్లి దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న రాజు భక్తులకు అన్నదానం కొరకు 1 క్వింటాలు 50 కిలోల బియ్యంను విరాళంగా అందచేశారు. దర్గాలో రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాకు చేరుకున్న రాజును జాతర నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక దర్శనం చేయించారు. పేదలకు అందచేసే సేవా కార్యక్రమాలతో మనసు ఉల్లాసంగా ఉంటుందని పులామామిడి రాజు పేర్కొన్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు పైడి శ్రీధర్‌గుప్తా



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసే పైడి శ్రీధర్‌గుప్తా

**కౌడిపల్లి, మార్చి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, మండల యూత్ అధ్యక్షులు చంద్రం క్రిష్ణాగౌడ్‌లు హామీ ఇచ్చారు. మంగళవారం పంచామృతాభిషేకం, వస్త్రాలాంకరణ, కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పురోహితులు కోలచల సుమన్‌శర్మ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. కాగా ఆర్య సంఘం జిల్లా నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్త నిర్వహించిన అన్నవితరణలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నర్సాపూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కౌడిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భుజిరంపేట మల్లేశం, గౌడ సంఘం నాయకులు రమేష్ గౌడ్, ఓ.లక్ష్మినారాయణగౌడ్, పొన్నం మనోహర్‌గౌడ్, చంద్రం వెంకటేశ్‌గౌడ్, చంద్రం మనోహర్‌గౌడ్, చంద్రం కిషోర్‌గౌడ్, పుండరీకంగౌడ్, చిన్నగౌడ్, పిస్కె శెట్టయ్య, సొసైటీ సిఈఓ దుర్గయ్య గౌడ్, వరిగింతం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్ గౌడు, విజయ్‌గౌడ్, గౌడ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**సదాశివపేట, మార్చి 14, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపును పురస్కరించుకుని కమీషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ నుంచి ప్రారంభించిన ర్యాలీని వైస్ చైర్మన్ జండా ఊపి షురూ చేశారు. రహదారిపై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చింత గోపాల్ మాట్లాడుతూ మహిళల సాధికారతకై తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. మహిళకు బహుమతులు అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ప్రజాప్రతినిధులు విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్, చౌదరి ప్రకాశ్‌గౌడ్, ఆకుల శివకుమార్, గుండు రవికుమార్, సత్యం, పిల్లిగుండ్ల వీరేశం, కోడూరి రాజయ్య, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వినయ్‌కుమార్

**న్యాల్‌కల్, మార్చి 14, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖు నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించే పరీక్ష కేంద్రాలను హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ కళాశాలల ప్రిన్సిపాల్‌తలో కలసి మంగళవారం పరిశీలించారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని హద్నూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మీడియట్ మొదటి, రెండవ సంవత్సరంలో విద్యను ఆర్జించిన విద్యార్థులకు వార్షిక పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు సజావుగా సాగేలా మాస్ కాపియింగ్‌కు అవకాశాలు లేకుండా తగు ఏర్పాట్లలో భాగంగా ఎస్ఐ కేంద్రాలను పరిశీలించి కళాశాలలబాద్యులకు పలు సూచనలు చేశారు.

## తడ్కల్ జడ్పీహెచ్‌ఎస్‌లో 10 విద్యార్థులకు వీడ్కోలు

**కంగ్టి, మార్చి 14, ప్రభాతవార్త:** మండలంలోని కంగ్టి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గడ్డపు మనోహర్ పాల్గొని విద్యార్థులు వార్షిక పరీక్షల్లో 10 పిజిఏ సాధించేలా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



10 విద్యార్థులకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం